# ఉద్ధరింపు

(గల్పిక)

"చిన్నపల్లిలో పదహారుమంది హరిజనులను భూస్వాముల గూండాలు—"

"పాపం !"

"పెద్దపర్రులో ఎనిమిది మంది హరిజన స్త్రీలను ముగ్గురు భూస్వాములు—

"పాపం ! పాపం !"

"మధ్యకుంటలో నాలుగు వందల హరిజన గుడిసెలకు నిప్పు పెట్టగా అయిదుగురు హరిజన వృద్ధులూ, ఇరవై ఇద్దరు హరిజన బాల బాలికలూ—"

"దారుణం ! దారుణం !"

"బిక్కచచ్చినోళ్లో పదిహేనుమంది హరిజనులు—"

"ఘోరం !"

"—భూస్వాములమీద కొడవళ్ళతో తిరగబడి, ఇద్దరు భూస్వాములను చంపి, మరి ముగ్గురిని గాయపరచి—"

"వాళ్ళందరికీ ఉరిశిక్ష పడేటట్టు చూస్తాం ! దేన్నయినా సహిస్తాం గాని, అరాచకాన్ని—"

---

కొడవటిగంటి కుటుంబరావు

---